# కొత్త పరిమళాలు

## ప్రతీకారం

ఆ ఊళ్ళో మూడంతస్తులమేడ, ఆ బంగళాలో ని తన బెడ్ రూములో వెంకట్రామయ్య గారింకా నిద్రపోలేదు. ఫ్యూఫోం బెడ్‌పైన వెల్లకిలా పడుకొని మెల్లిగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్ కేసి చూస్తూ తీవ్రంగా ఏదో ఆలోచిస్తున్నాడు.

తనకు ఇంత ఆస్తి ఐశ్వర్యం ఉండి కూడా సుఖాన్ని పొందలేక పోతున్నాడు. తన 50 యేండ్ల జీవితంలో ఎప్పుడూ ఆనందాన్ని చవి చూడలేక పోయాడు.

అందుకు ఏ కోణంలో ఆలోచించినా తన భార్యే కారణం!

తనకి పెళ్లయినప్పటి నుంచి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి, ఆ భార్య అనబడే రాక్షసి చేతిలో బందీగా బానిసైపోయాడు. అలాగే ఇప్పుడు జీవితం చివరి మెట్టుమీదికి చేరుకున్నాడు. ఈ సారి గుండెపోటు గాని వస్తే తాను చనిపోవడం ఖాయం అని డాక్టర్ చెప్పేశాడు. చనిపోతున్నందుకు బాధలేదు. కనీసం చనిపోయే ముందరైనా తన భార్య మీద కక్ష తీర్చుకోవాలి. కక్ష తీర్చుకోవడం ఎలా... ఎలా... చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు వెంకట్రామయ్య

ఆయన బుర్రలో తళుక్కుమని ఏదో ఆలోచన మెదిలింది. ఆ ... అంతే... అలాగే చేయాలి అనుకున్నాడు. అప్పుడు గాని బుద్ధిరాదు ఈ రాక్షసికి... అనుకుంటూ ఆయనో నిర్ణయానికి వచ్చాడు.

తర్వాత మూడు రోజులకి గుండె పోటొచ్చి మరణించాడు వెంకట్రామయ్య. అంతిమ క్రియలు ముగిసిన అనంతరం లాయరుగారు వెంకట్రామయ్యగారు చివరిఘడియల్లో రాయించిన వీలునామా చదువ సాగారు.


నాకు పిల్లలు లేని కారణంగా నా యావదాస్తిని ఈ కింద వివరిస్తున్న అనాథ శరణాలయానికి, దేవాలయానికి చెందేట్టు రాస్తున్నాను. ఒక్క ఐదు రూపాయలు మాత్రం నా భార్య చింతామణికి ఇస్తున్నాను. ఎందుకంటే ఆ రాక్షసి ఉరిపోసుకుని చచ్చేందుకు సరిపడే తాడు కొనడానికి. కాబట్టి ఆ ఐదు రూపాయలు మాత్రమే ఆమెకు చెందేట్టు రాస్తున్నాను.

భర్త చనిపోయినపుడయినా చలించని చింతామణి ఆ వీలునామా వింటూనే గొల్లుమంటూ నేల కూలిపోయింది.

—తుంగిని రాములు

## శృతి మించిన రాగం

ఈ వారం బహుమతి పొందిన కథ



రాధ అకారం ఖరీదు పెట్టి రమణమూర్తిని కొనుక్కొంది! పెళ్ళయి రెండు నెల్లయింది అత్తవారింటికి వెళ్ళాడు రమణమూర్తి తన శ్రీమతి రాధతో ఆ రోజు సాయంత్రం అలా పబ్లిక్ గార్డెన్స్ వైపు వెళ్ళారు దంపతులిద్దరూ


పార్క్‌లో ఒక పొద ప్రక్కగా కూర్చున్నారు రాధ రమణులు కబుర్లు చెప్పుకొంటూ నవ్వుకొంటున్నారు.

"మీరు చాలా సరదాగా మాట్లాడతారండీ మా అక్కకూడా మీలాగే మంచి జోక్స్ వేస్తుంది. మమ్మల్నందర్నీ నవ్విస్తుంది. అన్నట్టు మీరు మా అక్కను చూడలేదుకదూ మనపెళ్ళికి రాలేకపోయింది వాళ్ళాయనతో సింగపూర్ టూర్ వెళ్ళింది"

అంది విచారంగా ముఖం పెట్టి.

రాధ రమణమూర్తి కూర్చున్న చోటికి కొంత దూరంలో ఒక అమ్మాయి ఎవర్నో వెదుక్కొంటూ వస్తున్నది ఆ అమ్మాయి చాలా లేటెస్ట్‌గానూ ఫ్యాషనబుల్‌గానూ ఉంది.

## శ్రీదేవి కోచింగ్ సెంటర్



రఘురావ్ ఈ మధ్యనే ఒక కోచింగ్ సెంటర్ పెట్టి క్లాసులు కూడా తనే నిర్వహించసాగాడు.

కోచింగ్ సెంటర్ పెట్టి రెండేళ్లయినా విద్యార్థుల సంఖ్య ఏమాత్రం పెరగలేదు.

"కోచింగ్ సెంటర్‌కి మంచిపేరు పెడితే అప్పుడన్నా నీ అదృష్టం బావుంటుందేమో!" అని ఒక మిత్రుడు సలహా ఇచ్చాడు.

ఒక మంచి ముహూర్తాన ఆ కోచింగ్ సెంటర్‌కి "వెంకటేశ్వర కోచింగ్ సెంటర్" అని పేరు పెట్టారు.

"అయినా విద్యార్థుల సంఖ్య పెరగలేదు. ఇప్పుడొస్తున్న వాళ్ళ సంఖ్య ఎయిడ్స్ వచ్చిన రోగుల సంఖ్యలా వుంది."

వారం వారం కొత్త రచయితల శీరికలో ఓ ఉత్తమ కథకు
రూ.116 బహుమతిగా అందజేస్తాం.

ఆ అమ్మాయిని చూడగానే రమణమూర్తి రాధవేపు తిరిగి.

"రాధా నీకు అభిసారిక అంటే అర్థం తెలుసా?"

"ఆ.. ప్రియుణ్ణి వెదుక్కొంటూ వెళ్ళేది అని ఎక్కడో చదివాను" అంది రాధ.

"అదుగో అలా చూడు అలాంటి కేసే ఆ అమ్మాయి" అన్నాడు దూరంగా వస్తోన్న అమ్మాయివైపు చూపిస్తూ.

ఆమెను చూసిన రాధ అవాక్కయిపోయింది.

రమణమూర్తికి ఏదో చెప్పబోయింది కానీ అతను వినిపించుకోకుండా ఆమెవైపే చూస్తున్నాడు.

ఆమె ప్రతి పొదపక్కన వెతుకుతూ వస్తున్నది.

ఆమె ముఖంలో ఆతృత, ఆసక్తి కావాలనుకున్న వ్యక్తి దొరకలేదే అన్న చికాకు కనిపిస్తున్నాయి.

"రాధా ఈ యుగం ఎలక్ట్రానిక్ యుగం పాతరోజులు పోయాయి. ఇప్పుడు అమ్మాయిలే అబ్బాయిల్ని వెతుక్కుంటూ వస్తున్నారు. ఏవో మాయమాటలు చెప్పి వల్లో వేసుకుంటున్నారు. వాళ్ళ తల్లిదండ్రులకు కానీ ఖర్చు లేకుండా వెతుక్కున్న అబ్బాయిని తేరగా పెళ్ళాడేస్తున్నారు. కొందరైతే పెళ్ళీపెటాకులు లేకుండానే ప్రియులతో విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు. అదుగో ఇలా పార్కుల్లో షికార్లు సినిమా హాల్స్‌లో ముద్దులు అబ్బబ్బ చాలా అడ్వాన్స్ అయిపోతున్నారనుకో అసలు ఇలాంటి వాళ్ళకు..."

"యూ స్కౌండ్రల్" అంటూ పార్కులో తన భర్తను చాచి లెంపకాయ కొట్టింది రాధ.

నిర్ఘాంతపోయాడు రమణమూర్తి.

ఆ అమ్మాయి వీళ్ళు కూర్చున్న చోటికి వచ్చింది. రాధను చూడగానే ఆమె ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బు అయింది.

"ఏయ్ రాధ ఇక్కడున్నారా మీకోసం పార్కు అంతా గాలిస్తూ వస్తున్నా మేం ఇప్పుడే సింగపూర్ నుండి వచ్చాం రాగానే మిమ్మల్ని చూడాలని పించింది అందుకే సరాసరి పార్కుకే వచ్చేశాం మీ మావగారు సిగరెట్స్ తీసుకుని వెనుకగా వస్తున్నారు అన్నట్లు... మా మరిది గార్ని పరిచయం చెయ్యవేం?" అంటూ

'హలో' అని నవ్వుతూ పలకరించబోయి ఆగిపోయింది బిక్కమొగం వేసి దిక్కులు చూస్తున్న రమణమూర్తిని చూసి రాధ అక్క స్రవంతి!

"నమస్కారం" అన్నాడు తడబడుతూ రెండు చేతులు జోడించి వచ్చే ఏడుపును ఆపుకోవటానికి ప్రయత్నిస్తూ పాపం రమణమూర్తి!

జ్వాలా నటరాజు

---

ఇది అతనికి ఒక పెద్ద సమస్యగా అయిపోయింది. ఏం చేయాలో తోచక సతమతమవుతున్న సమయంలో—

నగరంలో బాగా పేరొందిన కోచింగ్ సెంటర్‌లో "విజయశాంతి కోచింగ్ సెంటర్" గుర్తొచ్చింది.

విజయశాంతి కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ సీతారామ్, రఘురామ్ మంచి ఫ్రెండ్స్. ప్రతీరోజు ఆ కోచింగ్ సెంటర్‌కి కొన్ని వందల మంది విద్యార్థులు వస్తుంటారు. అంత పేరొందింది.

సీతారామ్‌ని కలుసుకుంటే అతను ఏదైనా ఉపాయం చెప్పొచ్చు అని అనుకున్నాడు.

ఒకరోజు సీతారామ్‌ని కలుసుకుని తన కోచింగ్ సెంటర్ గురించి చెప్పాడు.

అందుకు సీతారామ్ నవ్వి...

"ఈ రోజుల్లో పబ్లిసిటీ లేని వ్యాపారం వ్యాపారం కానేకాదు. ప్రతీ దానికి ఈ రోజుల్లో పబ్లిసిటీ వుంటేనే అది గట్టెక్కుతుంది. అయినా మిత్రుడవని చెబుతున్నాను. దీని రహస్యం జాగ్రత్తగా విని ఆచరణలో పెట్టు.

ముందుగా మన కోచింగ్ సెంటర్‌లకి ప్రముఖ తారల పేర్లు అవసరం. ఎందుకంటావా? మన యువత దృష్టి దానివైపే ఎక్కువ మక్కువ చూపుతుంది. తర్వాత నీ కోచింగ్ సెంటర్‌కి ఇద్దరు ముగ్గురు ఆడపిల్లలు అవసరం. తర్వాత నీ బిజినెస్‌కి తిరుగుండదు."

రెండురోజుల తర్వాత

'వెంకటేశ్వర'కు బదులు 'శ్రీదేవి' కోచింగ్ సెంటర్ అని పేరు పెట్టాడు. ముగ్గురు ఆడపిల్లలను తన కోచింగ్ సెంటర్‌లోకి వచ్చేట్టు చేసుకున్నాడు.

సంవత్సరం తర్వాత.

శ్రీదేవి కోచింగ్ సెంటర్ మంచి పాపులర్ అయింది. బిజీ అయిపోయాడు రఘురామ్. మిత్రుడికి తీరిక దొరికినప్పుడల్లా కృతజ్ఞతలు చెబుతుంటాడు— నీ మేలు ఈ జన్మలో మరువలేనని.

—— భీశెట్టి శ్రీనివాసరావు

---

## కల్తీ

రెండు సంవత్సరముల జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చాడు సింహాచలం.

అతని ఇల్లు అక్కడికి ఓ వంద మైళ్ళ దూరం. బస్సు ఎక్కి కూర్చున్నాడు. సింహాచలం రోడ్డుమీదే పుట్టాడు. రోడ్డుమీదే పెరిగాడు. వరదల వల్ల ఇళ్ళు నష్టపోయిన వారికి ప్రభుత్వం డబ్బులిస్తున్నారని తెలిసి, రోడ్డుమీదే బతికే సింహాచలం కూడా డబ్బు తీసుకున్నాడు. కిళ్ళీకొట్టు పెట్టాడు. ప్రముఖ సిగరెట్ కంపెనీల ఖాళీ పెట్టెలలో స్థానికంగా తయారు చేసిన చౌక సిగరెట్లు నింపి అమ్మాడు. సంపాదన పెరిగింది. కిరాణా కొట్టు పెట్టాడు. కొబ్బరి నూనెలో 'కాస్ట్రాయిలు', డాల్డాలో 'మట్టన్ టాలో' కలిపి అమ్మాడు. అతని దగ్గర సరుకులు కొనుక్కునేవారిలో ఎక్కువమంది ఖాతాదారులు కనుక నోరు మూసుకుని కొనుక్కునేవారు.

పాడ్యమినాటి చంద్రుడైనా ఎదిగి పూర్ణచంద్రుడై కొద్ది కొద్దిగా నీరశించి మాయమైపోయేవాడు గానీ సింహాచలం మాత్రం దినదిన ప్రవర్ధమానుడై వెలిగాడు.

పెళ్ళి చేసుకున్నాడు. పనిలో సహాయం కోసం అత్తవారి వూరి నుంచి ఓ పాతికేళ్ళ కుర్రాడిని తెచ్చుకున్నాడు. కిళ్ళీ బడ్డీ ఉన్న చోటే, జాగా కొని ఇల్లు కట్టుకొని, కొట్టు దానిలోకి మార్చాడు.

హోటల్ సదుపాయంలేని ఆ ప్రాంతంలో హోటల్ తెరిచాడు. భోజనానికి డిమాండ్ పెరిగింది. అతని హోటల్లో వడ్డించే పెరుగు ప్రఖ్యాతి ఊరంతా వ్యాపించింది. కానీ అది శుద్ధమైన పెరుగుకాదని, నానపెట్టి మెత్తగా చేసిన బ్లాటింగ్ పేపర్ పెరుగులో కలిపి ఉందని ఎవరికీ తెలియలేదు.

ఇద్దరు పిల్లలు కలిగారు సింహాచలానికి. అతనిప్పుడు ఉత్త సింహాచలం కాదు, సింహాచలం గారు అయిపోయాడు.

అనుకోకుండా కల్తీ నిరోధక శాఖవారి చెకింగ్‌లో దొరికిపోయాడు. అయినా అతడు బాధపడలేదు. జైలుకు వెళ్తున్నప్పుడు కూడా భార్యతో అన్నాడు. "నువ్వేం కంగారు పడక, బాధపడక. నేను రెండేళ్ళలో తిరిగి వచ్చేస్తాను. అప్పటి వరకు వ్యాపారం నేను చెప్పినట్లు నడిపి రెండు, మూడింతలు చెయ్యాలి. విన్నావా?" ఆమె తలవూపింది.

బస్సు ఆగింది. ఇంటికి నడిచాడు సింహాచలం. కొట్టు దగ్గర ఉన్న జనాన్ని చూసి వ్యాపారం బాగానే నడుస్తోందని అనుకున్నాడు.

ఓ మూడు నెలల పసివాడిని ఎత్తుకొని ఎదురొచ్చింది అతని భార్య. ఈ పసివాడి మొహం పనివాడి మొహానికి ప్రతిబింబంలా కనిపించింది. కళ్ళు తిరిగిపోయాయి సింహాచలానికి.

శ్రీ